


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

02 ఆదివారం ఆగస్టు 2026 పేజీలు: 3


## కోదాడ సమీపంలో రోడ్డు ప్రమాదం ఇద్దరు యువకుల మృతి





**కోదాడ – ఆగస్టు1 (సత్యనిష్ట)**

సూర్యాపేట జిల్లా కోదాడ సమీపంలోని చిలుకూరు మండలం నుండి కోదాడకు వస్తుండగా శివారులో ఇండియన్ బంక్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుల వివరాలు చల్లా అనిల్, వయసు 19 సం లు, కులం యాదవ్, R/o షేర్ మహమ్మద్ పేట గ్రామం, చిలకల్లు మండలం, కృష్ణ జిల్లా, గడ్డం లోకేష్, వయసు 19, సం లు, కులం యాదవ్, బూరగడ్డ గ్రామం, హుజూర్ నగర్ మండలం, సూర్యాపేట జిల్లా వీళ్లు జగ్గయ్య పేట పట్టణంలో కాంపౌండర్ గా పని చేస్తున్నారు. ఈ రోజు మట్టపల్లి గుడి వద్ద బంధువుల ఫంక్షన్ కి వెళ్లి తిరిగి షేర్ మహమ్మద్ పేటకు స్కూటీ పై వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కమీషనర్ ఆదేశాలతో దేవరకొండ రోడ్డులో భారీ ఎత్తున ఆక్రమణల తొలగింపు

- **ఫుట్‌పాత్‌లు పాదచారుల కోసమే... ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**
- **నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి. వంశీ కృష్ణ**



**నల్లగొండ–ఆగస్టు 1(సత్య నిష్ట)**

నల్లగొండ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు నగరంలో ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించడం, పాదచారులకు సురక్షితమైన రాకపోకలు కల్పించడం, ప్రజా రహదారులను ఆక్రమణల నుంచి విముక్తం చేయడం లక్ష్యంగా నేడు ప్రత్యేక ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డీఈఓ కార్యాలయం నుండి దుప్పలపల్లి రోడ్డు వరకు ప్రధాన రహదారిపై నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో సుమారు 46 ఆక్రమణలను తొలగించడంతో పాటు మూడు ప్రధాన జంక్షన్లను పూర్తిగా క్లియర్ చేశారు. రహదారులు, కూడళ్లు మరియు ఫుట్‌పాత్‌లపై ఏర్పాటుచేసిన అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రజల రాకపోకలకు అనువుగా మార్చారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారుల వెంట ఉన్న దుకాణాలు, వాణిజ్య సంస్థల యజమానులకు మున్సిపల్ అధికారులు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. షెడ్లు, సైన్ బోర్డులు, ఫ్లెక్సీలు, డబ్బా బంకులు, ప్రకటన బోర్డులు, వస్తువుల ప్రదర్శనలు, ఇతర తాత్కాలిక నిర్మాణాలను ఫుట్‌పాత్‌లు లేదా రహదారులపై ఏర్పాటు చేయరాదనిలిలి హెచ్చరించారు.



**ఫుట్‌పాత్‌లు పూర్తిగా పాదచారుల వినియోగం కోసమే**

అని, వాటిపై ఎటువంటి ఆక్రమణలు ఉండకూడదని అధికారులు పేర్కొన్నారు. ఫుట్‌పాత్‌లు ఆక్రమించబడటంతో ప్రజలు రోడ్డుపై నడవాల్సిన పరిస్థితి ఏర్పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం మరియు నగర క్రమబద్ధీకరణ దృష్ట్యా ఇటువంటి ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

**ప్రధాన రహదారుల వెంట వ్యాపారం నిర్వహిస్తున్న ప్రతి దుకాణదారుడు**

తమ ఆక్రమణలను స్వచ్ఛందంగా వెంటనే తొలగించుకోవాలని లేనిపక్షంలో మున్సిపల్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆక్రమణలను తొలగించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం జరిమానాలు విధించడం, అవసరమైతే తదుపరి చట్టపరమైన చర్యలు కూడా చేపడతామని హెచ్చరించారు.

నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రమైన, క్రమబద్ధమైన, సురక్షితమైన రహదారులు మరియు ఫుట్‌పాత్‌లను అందుబాటులో ఉంచేందుకు ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు నగరంలోని అన్ని ప్రధాన రహదారులు, కూడళ్లు మరియు రద్దీ ప్రాంతాల్లో నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు మున్సిపల్ కార్పొరేషన్‌కు సహకరించి ప్రజా స్థలాలను ఆక్రమణల రహితంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లిలిశానిటరీ సూపర్వైజర్ జి. శ్రీనివాస్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, మున్సిపల్ జవాన్లు మరియు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జీఓలను తక్షణమే రద్దు చేయాలి

- **రాష్ట్ర కేబినెట్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి**
- **మాల మహానాడు ప్రతినిధి బృందం వినతిపత్రం**



**నల్గొండ– ఆగస్టు 1( సత్య నిష్ట )**

నల్గొండ జిల్లా కేంద్రంలో పర్యటించిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టం మరియు దానికి అనుబంధంగా జారీ చేసిన జీఓల వల్ల మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని పేర్కొంటూ, వాటిని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మాల మహానాడు ప్రతినిధి బృందం శనివారం నల్గొండలో రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ, రాష్ట్రంలో అమల్లో ఉన్న షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ చట్టం––2025 (చట్టం 15/2025) మరియు ప్రభుత్వం జారీ చేసిన జి ఓ ఎం ఎస్ నెంబర్ నోఇం 9, 10, 99 వల్ల మాల మరియు దాని 25 ఉపకులాలకు తీవ్ర నష్టం జరుగుతోందని తెలిపారు. సమాన సామాజిక న్యాయం పేరుతో అమలు చేస్తున్న ఈ విధానం ఆచరణలో మాల యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రారంభ రోస్టర్ పాయింట్లలో మాలలకు అవకాశం లేకపోవడం అన్యాయం 100 పాయింట్ల రోస్టర్ విధానంలో త్వరగా ఉద్యోగ అవకాశాలు వచ్చే ప్రారంభ రోస్టర్ పాయింట్లలో మాల సామాజిక వర్గానికి ఎక్కడా ప్రాతినిధ్యం కల్పించలేదని తెలిపారు. ముఖ్యంగా గ్రూప్–IIIకు మొదటి రోస్టర్ పాయింట్‌ను 22వ స్థానంలో కేటాయించడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. అనంతరం 41, 62, 77, 91 పాయింట్లలో మాత్రమే అవకాశం కల్పించడం వల్ల చిన్న సంఖ్యలో వెలువడే నోటిఫికేషన్లలో మాల అభ్యర్థులకు ఒక్క పోస్టు కూడా దక్కే పరిస్థితి లేకుండా పోయిందని వివరించారు. చిన్న నోటిఫికేషన్లలో మాల యువతకు అవకాశం లేకుండా పోతోంది పోలీస్ శాఖ నియామకాలు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ మరియు వివిధ ప్రభుత్వ శాఖల్లో 5 నుంచి 15 పోస్టుల మధ్య వెలువడే నోటిఫికేషన్లలో మాల అభ్యర్థులకు అవకాశం లేకుండా పోతోందని తెలిపారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15(4), 16(4)లలో పేర్కొన్న సమాన అవకాశాల స్ఫూర్తికి విరుద్ధమని, ఆచరణలో "రివర్స్ డిస్క్రిమినేషన్"కు దారితీస్తోందని పేర్కొన్నారు.

**మాల మహానాడు ప్రధాన డిమాండ్లు**

శాస్త్రీయ ఆధారాలు లేకుండా తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ జీఓలను తక్షణమే రద్దు చేయాలి. రోస్టర్ పాయింట్లను పునఃపరిశీలించి, 1 నుంచి 16 పాయింట్లలోపే మాల సామాజిక వర్గానికి (గ్రూప్–III) కనీసం రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలి. రోస్టర్ పునర్వ్యవస్థీకరణ పూర్తయ్యే వరకు రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ నోటిఫికేషన్లను తాత్కాలికంగా నిలిపివేయాలి. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాలలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాల మహానాడు ప్రతినిధులు కోరారు. వినతిపత్రంలోని అంశాలను పరిశీలించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతపల్లి లింగమయ్య రాష్ట్ర కార్యదర్శి ఎన్నమల్ల అనిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతపల్లి బాలకృష్ణ రాష్ట్ర కమిటీ మెంబర్ చిలుకూరి అభినవ్ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి వెంకన్న జిల్లా నాయకులుఅనుముల పూరి సుధాకర్ జిల్లా నాయకులు రావిరాల వరప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు బోగరి రవీందర్ నాయకులు ఎర్రమళ్ళ ప్రభాకర్ ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, యువకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



విఆర్ పురం-సత్యనిష్ఠ

పోలవరం జిల్లా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రంపచోడవరం నియోజకవర్గశాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు ఆగస్టు ఒకటో తేదిన చిన్న మట్ట పల్లి గ్రామంలో సచివాలయం సిబ్బంది ఎనుమరేటర్ మహిళా పోలీస్ పొడియం దీవ టీడీపీ మండల కార్యదర్శి సోడే జోగారావు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లో పంపిణీ చేశారు సోడే జోగారావు మాట్లడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజలకు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ సూపర్ హిట్ ఇప్పటివరకు 6 పథకాలు అమల్లోకి తెచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల వితంతులకు వికలాంగులకు వృద్ధులకు ఒకటవ తేదీన పింఛన్లు పంపిణీచేస్తున్నటువంటి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో నాగయ్య లాలయ్య మోహన్ రావు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ బీమా రూ 5, లక్షలు అందజేత

- రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, కుటుంబానికి అండగా పార్టీ



కోదాడ - ఆగస్టు1, (సత్యనిష్ఠ),ఇద్దరు పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా మెరుగైన విద్య నందిస్తామని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని రాష్ట్ర నాయకులు ముత్తినేని సైదేశ్వరరావు, ఓరుగంటి ప్రభాకర్ లు తెలిపారు. శనివారం కోదాడ పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గుండెపురి ఉపేందర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పుట్టెడు కష్టాల్లో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ తక్షణమే చొరవ తీసుకుంది. ఉపేందర్ కు నాడు తెలుగుదేశం పార్టీలో ఉన్న అవార్డు నాయకుడు ఉప్పగండ్ల శ్రీనివాస్ ద్వారా పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో, ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రూ. 5 లక్షల నగదును ఆయన భార్య నాగమణి బ్యాంకు ఖాతాలో జమ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పార్టీ నాయకులు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. నారా లోకేశ్ నాయకత్వంలో పార్టీ కార్యకర్తలను అన్ని విధాలా ఆదు కుంటున్నామని, కష్ట కాలంలో నాయకులు, కార్య కర్తలకు పార్టీ ఎప్పుడూ వెన్నంటి ఉంటుందని భరోసా ఇచ్చారు. అంతే కాకుండా, మృతుడి ఇద్దరు పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ పాఠశాలలో చేర్పించి, మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లు నర్సయ్య, దొడ్డ గురవయ్య, కోడె వాసు, కట్టా సతీష్, కాంగ్రెస్ పార్టీ 18 వ వార్డు ఇంచార్జ్ ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, మట్టపల్లి నాగేశ్వరరావు, ఇరిగెల ప్రకాష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల పార్టీ నాయకులు చాపల శ్రీనివాసరావు, కొల్లు సత్యనారాయణ, పిట్టల శోభన్ బాబు, చావ హరినాథ్, ముత్తవరపు శ్రీ వాత్సవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బాబా షర్ఫుద్దీన్, బెక్కం సీతారాములు, మల్లు జగన్నాథ్ రెడ్డి, వనపర్తి నాగేశ్వరావు, చింతల కొండలు, రవీందర్ రెడ్డి, జమ్మల శ్రీనివాసరావు, మహమ్మద్ యాసిన్, బండ్ల మూడి వెంకటేశ్వరావు, మాదాల రాంబాబు, అశోక్ కుమార్, బత్తినేని రవీంద్ర, నర్రా రమేష్, వెంకట నరసమ్మ, కనగాల వీరబ్రహ్మం, గౌని శ్రీనివాస్ గౌడ్, దొడ్డ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ తెలంగాణ చైతన్య మహాసభలను విజయవంతం చేయాలి

- పద్మశాలీల ఐక్యత పోస్టర్ ఆవిష్కరణ.



కోదాడ - ఆగస్టు1 (సత్యానిష్ఠ), తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ పిలుపు మేరకు కోదాడ పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ చౌరస్తా వద్ద పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో చలో కరీంనగర్ పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం పట్టణ అధ్యక్షుడు గొర్రె రాజేష్ మాట్లాడుతూ ఆగస్టు 5న కరీంనగర్ జగిత్యాల రోడ్డు లోని పద్మశాలి భవనంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి తెలంగాణ చైతన్య మహాసభకు చేనేత కుటుంబ సభ్యులు, పద్మశాలి కుల బంధువులు భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు. పద్మశాలీల ఐక్యతను చాటి చెప్పేలా ఈ సభను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగిశెట్టి గోపాల్ , రుద్ర నాగలక్ష్మి, కొంగరి నరసింహారావు, అనబత్తుల వేణు, నక్క చంద్రం, పానుగోటి రామకృష్ణ, ఆనంద్ వెంకట్రావు, పంతంగి నరేష్, ఎలగందుల రాఘవయ్య, బుద్ధవరపు శేషగిరిరావు, చేరుపల్లి మట్టయ్య, నక్క రామయ్య, కొంగరి సైదులు, రుద్ర సావిత్రి, ఎలగందుల వెంకటేశ్వర్లు, యామిని శ్రీనివాసరావు, కలవకుంట్ల రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ రిజిస్టర్‌గా ప్రొఫెసర్ జయలక్ష్మిని కొనసాగించాలి

- సీఎంకు విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



నల్లగొండ/హైదరాబాద్-ఆగస్టు1(సత్య నిష్ఠ) జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతూనే ఉందని, ప్రతిష్టాత్మకమైన జెఎన్టియుకు రిజిస్టర్ గా ఒక బీసీ మహిళ జయలక్ష్మి నియమితులైతే ఓర్వలేక కొంతమంది ఆమెను తీసివేయాలనే కుటిల ప్రయత్నాలను వ్యతిరేకిస్తున్నట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి రిజిస్టర్ గా ప్రొఫెసర్ జయలక్ష్మిని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. పేరుకే కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయమని చెప్పుకుంటుంది గాని ఆచరణలో మాత్రం అగ్రకులాలకి పెద్దపీట వేస్తూ బీసీలను అణగదొక్కాలని చూస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. రిజిస్టర్ గా జయలక్ష్మి గారిని తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ బీసీల ద్రోహిగా మిగిలిపోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య ఊరి బండి శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## సప్తగిరి పాఠశాలలో ఘనంగా గోరింటాకు వేడుకలు

- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు
- పాఠశాల కరస్పాండెంట్ బొల్లం లింగయ్య యాదవ్





నల్లగొండ - ఆగస్టు 1 ( సత్య నిష్ఠ ) నల్లగొండ పట్టణంలోని సప్తగిరి పాఠశాలలో శనివారం ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ బొల్లం లింగయ్య యాదవ్ మాట్లాడుతూ పాఠశాలలో గోరింటాకు వేడుకలతో పాటు గ్రీన్ డే, ఫ్రెండ్షిప్ డే వేడుకలను కూడా నిర్వహించామని అన్నారు. ప్రతి సంవత్సరము తమ పాఠశాలలో ఆషాడమాసం సందర్భంగా గోరింటాకు వేడుకలను నిర్వహిస్తామన్నారు. పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బొల్లం ధనలక్ష్మి, బచ్చనబోయిన శంకర్, ఉపాధ్యాయులు ఎండి గౌస్ , రాము, మట్టయ్య,నాగమణి, ఫరహానా,సరిత,అనూష, వాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ సమగ్రాభివృద్ధికి ప్రజల సహకరించాలి: సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**కోదాడ – ఆగస్టు 1, (సత్యనిష్ట),** గ్రామ సమగ్రాభివృద్ధికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని నడిగూడెం గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ కోరారు. శనివారం నడిగూడెం గ్రామ పంచాయతీ నందు నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి 2026 నుండి 2029 వరకు మూడు సంవత్సరాలలో చేపట్టే అభివృద్ధి పనులకు గ్రామ సభలో తీర్మానించడం జరిగినది. తీర్మానించిన పనులలో ప్రాధాన్యతల మేరకు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయుటకు అన్ని పార్టీల వారు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. గత గ్రామ సభలో తీర్మానించిన మేరకు నడిగూడెం గ్రామంలో ఈ నెల నాలుగో తేదీ నుండి ప్రతి మంగళవారం వారాంతపు కూరగాయల సంతను ఏర్పాటు చేస్తున్నట్లు, సంతను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి, ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజ్, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, దున్నా మనీషా ప్రదీప్, పోలేబోయిన విజయ నాగరాజు, మామిడి రామకృష్ణ, నాగవరపు సరస్వతి రాము, బాణాల సతీష్ కుమార్, బాలుర, బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, కరుణ, జిపిఓ కోటయ్య, అంగన్వాడీ టీచర్లు సవిత, స్వర్ణకుమారి, శకుంతల, కవిత, ఏఎన్ఎంలు రాదా, సుజాత, ఆశా కార్యకర్తలు సునీత, సైదమ్మ, శ్రీలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, జూనియర్ అసిస్టెంట్ వంశీ, నాయకులు చిల్లంచర్ల సత్యనారాయణ, బాణాల నాగరాజు, కాసాని వెంకన్న, గుండు విజయ రామారావు, దున్న వెంకటేశ్వర్లు, పాతకోట్ల రాము, దాసరి శ్రీనివాస్, షేక్ జలీల్, మహమ్మద్ రఫీ, జలాలుద్దీన్, సందీప్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మగూడెంలో నూతన జిపి భవనాన్ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి



**నల్లగొండ --ఆగస్టు 1( సత్యనిష్ట)**

తిప్పర్తి మండలం యల్లమ్మగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశంలో ప్రసంగించిన రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉట్కూరు సందీప్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.
.

# ఆహార భద్రత చట్ట సవరణలను అడ్డుకుందాం

- **కామ్రేడ్ కృష్ణమూర్తి స్ఫూర్తితో భూమి, ఉపాధి పోరాటాలను కొనసాగిద్దాం**
- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మా**



**భువనగిరి–ఆగస్టు 1(సత్య నిష్ఠ)**

భూమి కోసం , భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, ఎర్రజెండా రాజ్యం కోసం జీవితాంతం పోరాడిన సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ కృష్ణమూర్తి గారి ఆశయ సాధన కోసం, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న జాతీయ ఆహార భద్రత చట్ట (చీఖీూా) సవరణలకు వ్యతిరేకంగా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి గారి 20వ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన " ఆహార భద్రత చట్టము – కేంద్ర ప్రభుత్వ వైఖరి " పై జరిగిన "చర్చా వేదిక " లో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ చట్ట సవరణల వల్ల సమాజంలో అత్యంత వెనుకబడిన అంత్యోదయ కార్డుదారులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ నూతన సవరణల వల్ల అంత్యోదయ కార్డుదారులకు ఉచిత రేషన్ కోటా తగ్గింపు తోపాటు అత్యంత పేద కుటుంబాలకు నెలకు ఇచ్చే 35 కేజీల ఉచిత ఆహార ధాన్యాల కోటాను భారీగా తగ్గించే కుట్ర జరుగుతోందని విమర్శించారు. కొత్త నిబంధనల పేరుతో అర్హులైన నిరుపేదలు, వృద్ధులు, వితంతువుల అంత్యోదయ కార్డులను రద్దు చేసే అవకాశం కూడా ఉన్నదని తెలిపారు. రోజువారీ కూలీ చేసుకునే నిరుపేద కుటుంబాలకు ఈ సబ్సిడీ ఆహారం అందకపోతే దేశంలో మళ్లీ ఆకలి చావులు వచ్చే ప్రమాదం ఉందని ఆవేదన వెలిబుచ్చారు. మార్కెట్‌లో అధిక ధరలకు ధాన్యాలు కొనలేక పేద కుటుంబాల జీవనం పూర్తిగా అస్తవ్యస్తమవుతుందని అన్నారు. పేదల రేషన్ హక్కులకు భంగం కలిగించే ఏ ఒక్క సవరణను కూడా ప్రభుత్వం చేపట్టొద్దని నర్సింహ డిమాండ్ చేశారు. ఆనాడు దొరలకు, జాగిర్దారులకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని, ఉండడానికి ఇల్లు, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు కావాలని నినాదంతో పోరాడి హక్కులు సాధించిన వీర యోధుడు కృష్ణమూర్తి స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల మీద అన్ని వర్గాల ప్రజలు తిరగబడద పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, తిరందాసు గోపి విజ్ఞాన ట్రస్టు అధ్యక్షులు గద్దె నర్సింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొలుపుల వివేకానంద, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ పాల్గొని మాట్లాడగా ప్రజా సంఘాల నాయకులు గడ్డం వెంకటేష్, లావుడియా రాజు, అన్నంపట్ల కృష్ణ, బుర్రు అనిల్, వడ్డబోయిన వెంకటేష్, గాడి శ్రీనివాస్, గంధమల్ల మాతయ్య, బర్ల వెంకటేష్, కొత్తపల్లి లలిత, వి. రాంబాబు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# 35సంవత్సరాల ఉద్యోగ జీవితంలో మచ్చ లేకుండా పనిచేశాను

- **సామాజిక సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటాను**
- **జెడ్పి క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మేకల చెన్నకేశవులు**

**నల్లగొండ– ఆగస్టు 1 (సత్యనిష్ట )**

35 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో మచ్చలేకుండా పనిచేశాను అని జెడ్పి క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మేకల చెన్నకేశవులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. తాను నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం కొంపల్లి గ్రామంలో 1965 జూలై 17వ తేదీన జన్మించాలని



అన్నారు.
1 నుండి 7 వ తరగతి వరకు కొంపల్లి గ్రామంలోనే చదివినాను అని అన్నారు. ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు తిరుమలగిరి, నల్లగొండ పట్టణంలో చదివానని అన్నారు. ఇంటర్మీడియట్ నల్గొండలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో చదివానని అన్నారు. డిగ్రీ బిఇ సివిల్ ఉస్మానియా యూనివర్సిటీలో చదివారని అన్నారు. 1991 వ సంవత్సరం సెప్టెంబర్ నెలలో తనకు ఉద్యోగం వచ్చిందని ఫస్ట్ పోస్టింగ్ తుంగతుర్తిలో వచ్చిందన్నారు. తర్వాత మర్రిగూడెం, నాంపల్లి మండలాల్లో పనిచేశానని అన్నారు. రంగారెడ్డి, నల్గొండ ఉమ్మడి జిల్లల్లో కూడా పనిచేశానని అన్నారు. తన భార్య పేరు అరుణ , కూతుళ్లు ప్రభులత, పవిత్ర ఇద్దరు ఉన్నారని అన్నారు. రిటైర్డ్ అయిన తర్వాత కూడా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు.